ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం | 28 | మార్చి | 2025 | పేజీలు: 3

## రూ.7 లక్షల 32 వేలు పలికిన గజ్య నాయక్
# తాండ తైబజార్ వేలం

మాచారెడ్డి,మార్చి27(ప్రజాజ్యోతి): మాచరెడ్డి మండల కేంద్రంలోని గజ్య నాయక్ తాండ గ్రామపంచాయతీలో గురువారం తైబజార్ వేలం పాట నిర్వహించారు. ఈ తైబజార్ వేలంలో ముగ్గురు పోటీపడగా రామావత్ రాజు రూ.7లక్షల 32 వేలంకు దక్కించున్నట్లు సెక్రటరీ రిజ్వాన తెలిపారు. ఈ వేలం పాట కాలపరిమితి సంవత్సరం పాటు ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ,నాగరాజు,స్పెషల్ ఆఫీసర్ బిక్షపతి,సెక్రటరీ రిజ్వాన, ఆధ్వర్యంలో నిర్వహించారు నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అనుమతుల ప్రకారమే
# ఇసుకను తరలించాలి
### నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తాం
### తహశీల్దార్ శ్రీనివాస్ రావు



నాగిరెడ్డిపేట్,మార్చి27(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలో అనుమతుల ప్రకారమే ఇసుకను తరలించాలని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని తహశీల్ధార్ శ్రీనివాస్ రావు పేరొన్నారు.బుధవారం మండలంలోని నాగిరెడ్డిపేట గ్రామంలో సిసి రోడ్లకు గోలిలింగాల గ్రామం నుంచి 20 ట్రాక్టర్లకు నుంచి 40 ట్రిప్పుల ఇసుకను అనుమతిలిస్తే అధిక ట్రిప్పుల ఇసుకను తీసి అనుమతుల పేరుతో దళారులకు విక్రయించుకుంటున్నారనే గోలిలింగాల గ్రామస్థులు ఫిర్యాదు మేరకు గురువారం తహశీల్ధార్ శ్రీనివాసరావు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతుల ప్రకారమే ఇసుక తరలించాలని కొందరు ట్రాక్టర్ యజమానులు అనుమతులు తీసుకున్న ఇసుక ట్రిప్పుల కన్నా అధికంగా అనాధికారికంగా ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని సమాచారం రావడంతో గ్రామస్థులతో ఈ సమావేశం ఏర్పాటు చేశామని,అలాగే ఒక ట్రాక్టర్ ఇసుకను 5వేల నుంచి 6 వేల కు విక్రయిస్తున్నారని మా దృష్టికి వచ్చిందని అలా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎవరైనా ఇంటి నిర్మాణం కొరకు ఇసుక కావాలంటే అనుమతి తీసుకోవాలని దరఖాస్తు చేసుకొని అనుమతులు పొందిన వారికే అవకాశం ఇస్తున్నామని ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక బృందాలతో రెవెన్యూ,పోలీసుల పర్యవేక్షణలో ఇసుక తరలించేలా చర్యలు చేపడతామని. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహమ్మద్,పంచాయితీ కార్యదర్శి సంతోష్ కుమార్,జూనియర్ అసిస్టెంట్ సాయిలు,గ్రామస్థులు పాల్గొన్నారు.



# సిసి రోడ్డు పనులు ప్రారంభం

రామారెడ్డి మార్చ్ 26 (ప్రజా జ్యోతి) రామారెడ్డి మండల కేంద్రంలో గురువారం10 లక్షల సీసీ రోడ్డు పని ప్రారంభఇంచడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి లక్ష్మగౌడ్, పిఎసిఎస్ వైస్ చెర్మన్ అమ్ముల పశుపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుఫ్,మండల మహిళా అధ్యక్షురాలు దండబోయిన అంజవ్వ, ఉప అధ్యక్షురాలు చెన్నూరి స్వరూప,నడుకుల లక్ష్మి , రామారెడ్డి టౌన్ ఉప అధ్యక్షులు నామాల రవీందర్, సెక్రటరీ జెసిబి శేఖర్, మండల నాయకులు కామారెడ్డి రవి, మండల బండి ప్రవీణ్, మేర రవి, శ్రీ శైలం,అద్నన్, సుమన్, సంజీవ్, శంకర్, పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్టును అకారణంగా అరెస్టు చేయడన్ని ఖండించిన జర్నలిస్టులు!
2

## ప్రతి ఒక్కరు ఎయిడ్స్, సుఖవ్యాదులపై
# అవగాహన కలిగి ఉండాలి

కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27. తెలంగాణ యూనివర్సిటీ దక్షిణ ప్రాంగణంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో గురువారం “హెచ్ఐవి /ఎయిడ్స్ మరియు -ఎస్ టి ఐ సుఖవ్యాదులు) పై అవగాహన మరియు నివారణ” అనే అంశం పై సదస్సు నిర్వహించారు. తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ కాల్ రెడ్ రిబ్బన్ క్లబ్ ,తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నివారణ సంస్థ సహకారంతో ఈ కార్యక్రమం సౌత్ క్యాంపస్ సెమినార్ హాల్ లో జరిగింది. జాతీయ సేవా పథకం రాష్ట్ర అధికారి నరసింహా గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆయన ..మిగతా 2లో





# సీనియర్ జర్నలిస్టును అకారణంగా అరెస్టు చేయడన్ని ఖండించిన జర్నలిస్టులు!

**ప్రజా జ్యోతి బీర్కూర్ మార్చ్ 27** కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండలం కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కొప్పుల గంగాధర్ను అకారణంగా అరెస్టు చేయడం బాధాకరమని జర్నలిస్టు సంఘం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా చేశారు. అనంతరం సీనియర్ జర్నలిస్ట్ కాదెపురం గంగారం మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తే అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు కరెక్ట్ అని జర్నలిస్టుల హక్కులను కాలరాస్తున్నారని , జర్నలిస్టులకు ఇలా జరుగుతే ప్రజలకు ఇంకా ఎలా జరుగుతుందని అన్నారు. జుక్కల్ ఉన్నత పాఠశాలలో బుధవారం గణిత శాస్త్రం పరీక్ష పత్రం మాల్ ప్రాక్టీస్ జరిగిన విషయం వాస్తవమేనని, దానిని జర్నలిస్టు కొప్పుల గంగాధర్ పత్రికలో రాసినందుకు అరెస్టు చేసినందున వెంటనే జర్నలిస్టు గంగాధర్ ను బేషరతుగా విడుదల చేయాలని జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రవికుమార్ ,కాదేపురం గంగారం ,శ్రీనివాస్ , ,గంగరాజు ,కృష్ణ, సాయి, పవన్ ,రవి ,కాసిం ,ధర్మ తేజ, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం

## ఏప్రిల్ 5 వరకు దరఖాస్తుల స్వీకరణ



**రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రఘురాం సూచించారు. గురువారం ఓ పత్రికా ప్రకటన ద్వారా ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ, ఈడబ్ల్యూఎస్ కమ్యూనిటీలకు చెందిన లబ్ధిదారులు ఏప్రిల్ 5వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దరఖాస్తు చేసిన ఫారాలను సంబంధిత పత్రాలతో కలిసి మండల పరిషత్ కార్యాలయాల్లో సమర్పించాలన్నారు. ఈ పథకం ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ఆసక్తి గల యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎంపీడీవో సూచించారు. మరిన్ని వివరాల కోసం మండల పరిషత్ కార్యాలయంలోని హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి



**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27.** కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం చింతామణి పల్లి గ్రామంలో గురువారం అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి చెందాడు..రమేష్ అనే వ్యక్తి అనుమానస్పదంగా మృతి చెందినట్లు తెలిసింది. పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి. తరలించారు.



# సీసీ రోడ్డుకు భూమి పూజ

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి

**ప్రజా జ్యోతి జుక్కల్ ఆర్సీ మార్చి 27** పెద్ద కొడపగల్ మండలంలో బాబుల్ గాం గ్రామాలలో సీసీ రోడ్డు పనులకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత రావ్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు వేగవంతంగా కొన సాగుతున్నాయని తెలిపారు.అభివృద్ధి పనుల సమాచారం ఎప్పటికప్పుడు అదికారుల ద్వారా తెలుసుకుని నాయకులను,అధికారులను సమన్వయ పరిచి పనులు వేగంగా కొనసాగే విధంగా ఎమ్మెల్యే చర్యలు చేపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్యామప్ప, పండరి, బస్వరాజ్ దేశాయ్, నాగు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఎయిడ్స్, సుఖవ్యాదులపై అవగాహన కలిగి ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి హెచ్ ఐ వి /ఎయిడ్స్ను మరియు సుఖ వ్యాదలపై అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉంటూ వారి ఊరిలో వారిని మరియు తోటి వారికి అవగాహన కల్పించాలని కోరారు. ప్రతీ విద్యార్థి ఎన్ ఎస్ ఎస్ లో చేరి సమాజ సేవ చేయాలని కోరారు. మరో అతిథి ఎం .శేఖర్ డి.ఎస్.ఆర్.సి కౌన్సిలర్ ప్రభుత్వ ఆసుపత్రి, కామారెడ్డి మాట్లాడుతూ – హెచ్ఐవి / ఎయిడ్స్ మరియు సుఖ వ్యాధులపై ,అవగాహన కల్పిస్తూ, వాటి యొక్క లక్షణాలు, కారణాలు తీసుకోవలసిన జాగ్రత్తలు, చికిత్స గురించి క్లుప్తంగా వివరించారు. కార్యక్రమ కన్వీనర్ తెలంగాణ యూనివర్సిటీ ఎన్ ఎస్ ఎస్ సమన్వయ కర్త డా.రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు లైంగిక విద్య కలిగి ఉండాలని ,అది మన ఇంటినుంచే మొదలవ్వాలి అన్నారు.దీనిపై పిల్లల్లో శాస్త్రీయబద్ధంగా చర్చ జరగాలని అన్నారు. నేటి సమాజంలో అది లేదని,అందుకే ప్రజలు ఎయిడ్స్ ,సుఖ వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పాఠశాలల్లో,కళాశాలల్లో దీనిపై విస్తృత చర్చ జరగాలని కోరారు. కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తూ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ మాట్లాడారు. ఆయన



మాట్లాడుతూ ఎన్ ఎస్ ఎస్ ద్వారా సమాజంలో చాలా మార్పు తేవొచ్చని,అందుకే విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్ లో చేరి సామాజిక రుగ్మతల నివారణ పై గ్రామ స్థాయిల్లో అవగాహన కల్పించాలని కోరారు. ఎన్ ఎస్ ఎస్ కార్యక్రమ అధికారి డా.అంజయ్య బందెల మాట్లాడుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం , ఎన్ ఎస్ ఎస్ ద్వారా జరుగుతున్న కార్యక్రమాల వివరాలను తెలియజేశారు. ఈ ఎయిడ్స్, సుఖవ్యాధులపై సహాయ విద్య ద్వారా అవగాహన కల్పించాలని అందుకోసం సౌత్ క్యాంపస్ లో రెడ్ రిబ్బన్ క్లబ్ ను ఏర్పాటు చేశామని, దీనికి ఎన్ ఎస్ ఎస్, సోషల్ వర్క్ విభాగం సహకరిస్తాయి అని తెలిపారు. తర్వాత కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు.ఈ కార్యక్రమంలో డా.లలిత, డా.ప్రతిజ్ఞ, డా.వీరభద్రం, డా.నర్సయ్య,సురేష్,కనకయ్య ,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



# రాజంపేటలో టైలరింగ్ శిక్షణ కార్యక్రమం

**రాజంపేట మార్చి 27 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల సమాఖ్య కార్యాలయంలో స్వయం సహాయక బృందాల సభ్యులకు టైలరింగ్, కటింగ్, స్టిచింగ్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణను పద్మ, విజయలక్ష్మి, అందించారు. ఏప్రిల్ నెలలో స్కూల్ పిల్లల యూనిఫామ్‌ల కుట్టుపని గురించి సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట, అర్గొండ, శివాయిపల్లి గ్రామాల నుంచి సభ్యులు హాజరయ్యారు. సమావేశంలో ఏపీఎం సాయిలు, సీసీ శ్రీనివాస్, మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి పాల్గొని, సభ్యులను ప్రోత్సహించారు. ఈ శిక్షణ ద్వారా మహిళలు నైపుణ్యం పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించే దిశగా అడుగులు వేయనున్నారని నిర్వాహకులు తెలిపారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్‌ను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**ట్రాఫిక్ నియమాలు పాటించని వారిని సీసీ కెమెరా ల ద్వారా గుర్తించి ఈ-చాలన్ విధింపు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రజల సహకారం ఎంతో అవసరం నేరాలను నియంత్రించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాల పాత్ర కీలకం ఎస్పీ యం.రాజేష్ చంద్ర,**





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27.** జిల్లా ఎస్పీ జిల్లా పోలీస్ కార్యాలయం లో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమును గురువారం సందర్శించి సిబ్బంది ఏ విధంగా ఈ- చలాన్ వేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాల నియంత్రణ కోసం జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల అన్నిటి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ కి అనుసంధానం చేయడం జరిగిందనీ, ఈ యొక్క కమాండ్ కంట్రోల్ ద్వారా ట్రాఫిక్ నియమాలను అతిక్రమించిన వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు. వాహనదారులు తమ యొక్క వాహనాలపై ఉన్న ట్రాఫిక్ ఈ - చాలన్స్ ను వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడుపుతున్న వారిలో యువతే ఎక్కువని, ఈ విషయంలో తల్లిదండ్రులు తమ పిల్లలను అప్రమత్తం చేయాలని కోరారు. లైసెన్సు, నంబర్ ప్లేట్ నంబర్ సక్రమంగా లేని, నంబర్ ట్యాంపారింగ్ కలిగిన, నంబర్ తుడిపివేసిన వాహనాలను గుర్తించేందుకు తనిఖీలు చేస్తున్నామని పట్టుబడిన వాహనాలపై అయా పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. మైనర్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయరాదని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదే విధంగా ప్రతి వాహనదారుడు తప్పని సరిగా ట్రాఫిక్ నియమాలు పాటించి తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని ఎస్పి సూచించారు. ఇకపై ప్రతి వాహన దారులు స్వతహాగా రోడ్డు భద్రత నియమ నిబంధనలను పాటిస్తూ అదేవిధముగా పరిమితి వేగమును మించకుండా ప్రయాణం చేస్తూ సురక్షితముగ గమ్యములకు చేరే విదముగా ప్రయాణించాలన్నారు. ఇలా చేసినచో తనతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా చేసినవరము అవుతాము అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# ఆర్కిడ్స్ పాఠశాలలో ఘనంగా ఇంగ్లీష్ ఫేయిర్

**ఇంగ్లీష్ ఫెయిర్ విద్యార్థుల్లో ఉత్సాహాన్ని పెంపొందించింది... ప్రిన్సిపాల్, చైర్మన్ సి యేచ్. గోవర్ధన్ రెడ్డి**





**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి మార్చి 27.** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్కిడ్స్ ఉన్నత పాఠశాలలో లో ఇంగ్లీష్ ఫెయిర్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆర్కిడ్స్ పాఠశాల ప్రిన్సిపాల్, చైర్మన్ సి యేచ్. గోవర్ధన్ రెడ్డి . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం విద్యార్థులకు ఆంగ్ల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడానికి, ఒక ఉత్తేజకరమైన వేదికను అందించిందన్నారు. విద్యార్థులు వివిధ ఆసక్తికరమైన కార్యకలాపాల ద్వారా తమ సృజనాత్మకతను, భాషా సామర్థ్యాలను ప్రదర్శించారు. విద్యార్థులు నాటకాలు, స్క్రిప్టెడ్ ప్లేస్, స్కై డ్రాప్, ఫోనేటిక్ సౌండ్స్ డెమోన్‌స్ట్రేషన్ లతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే ట్రాఫిక్ రూల్స్, వృత్తులు, రైల్వే స్టేషన్ కమ్యూనికేషన్, గ్రీన్ లీఫ్ మార్కెట్, ఫ్రెష్ ఫ్రూట్ మార్కెట్ వంటి నిజజీవిత సంభాషణల ద్వారా భాషను వినూత్నంగా అభ్యసించారు. జంతువులు, వాటి పిల్లల మాదిరిగా నటించడం విద్యార్థులకు వినోదాత్మకంగా మారిందన్నారు. ఇంగ్లీష్ సంభాషణలకు సంబంధించి ఫుడ్ ఫెస్ట్ నిర్వహించబడింది, ఇందులో విద్యార్థులు ఆహార పదజాలాన్ని, భిన్న సంస్కృతుల గురించి నేర్చుకునే అవకాశాన్ని పొందారు. సుమారు 500 మంది తల్లిదండ్రులు ఈ కార్యక్రమాన్ని సందర్శించి, పాఠశాల తలపెట్టిన వినూత్న ప్రయత్నాన్ని అభినందించడం జరిగిందన్నారు. ఈ ఇంగ్లీష్ ఫెయిర్ ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థుల ఆంగ్ల కమ్యూనికేషన్ నైపుణ్యాలను, సమర్థమైన ప్రజాసంభాషణ సామర్థ్యాలను అభివృద్ధి చేయడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఆర్ కె గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ సిఈఓ డా. ముస్కు జైపాల్ రెడ్డి, డైరెక్టర్ మర్రి సదాశివ రెడ్డి , వైస్ ప్రిన్సిపాల్ మర్రి భూలక్ష్మి, అకాడమిక్ ఇంచార్జి వసంత, అధ్యాపక బృందం చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్దఎత్తున హాజరై భాషా అభ్యాసాన్ని ఆనందదాయకంగా మార్చే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ప్రయోజనకరంగా ఉంటాయని నిరూపించిందన్నారు. ఈ ఇంగ్లీష్ ఫెయిర్‌ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ పాఠశాల యాజమాన్యం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియ జేస్తోందన్నారు.

# ట్వినింగ్ ఆఫ్ స్కూల్స్‌లో భాగంగా బీబీపేట్ స్కూల్స్‌ను సందర్శించిన ఇస్సానగర్, ఉప్పర్‌పల్లి పాఠశాలల విద్యార్థులు






**కామారెడ్డి ప్రజాజ్యోతి ప్రతినిధి(బిబిపేట) మార్చి 27.** తిమ్మయ్య గారి సుశీల నారాయణరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు బీబీపేట్ లో సమగ్ర శిక్ష ట్విన్నింగ్ ఆఫ్ స్కూల్స్ కార్యక్రమంలో భాగంగా పాఠశాల సముదాయంలోని ప్రాథమికోన్నత పాఠశాలలు ఎంపీయుపిఎస్ ఉప్పర్ పల్లి, ఎంపియుపిఎస్ ఇస్సానగర్ విద్యార్థులు పాఠశాలను సందర్శించరు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, డిజిటల్ తరగతి గదులు, రోబోటిక్స్, గ్రంథాలయము, హాకీ క్రీడలు సోలార్ ప్లాంట్, వాటర్ ప్లాంట్ మొదలైన వాటిని విద్యార్థుల పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి రామిని అశోక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మూల రవీంద్రారెడ్డి, యుపిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రాఘవరెడ్డి పద్మిని, పాఠశాల ఉపాధ్యాయులు డి విశ్వమోహన్,అరుంధతి, స్వామి,నాగరాజు, నవీన్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ అడ్లూర్ ఎల్లారెడ్డి మేనేజ్మెంట్ కమిటీ సమావేశం

**సదాశివనగర్ మార్చి 28 (ప్రజా జ్యోతి)** సదాశివ నగర్ మండల్ అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామంలోప్రైమరీ అగ్రికల్చర్ కోఆపరేటివ్ సొసైటీ (%ూాజూ%) మేనేజ్‌మెంట్ కమిటీ సమావేశం చైర్మన్ మర్రి సదాశివ రెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో సభ్యుల ఆమోదం తో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా వరి కొనుగోలు కేంద్రాల ను 50% %×ఖూ% (ఇందిరా క్రాంతి పథం)కు కేటాయించే ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలనే బలమైన డిమాండ్ వ్యక్తమైంది. ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించకపోతే భవిష్యత్తులో %ూాజూ% కొనసాగడం కష్టమవుతుంది, ఇది రైతులకు మరియు సహకార వ్యవస్థకు తీవ్రమైన సమస్యలను కలిగించే అవకాశం ఉందని కమిటీ ఆందోళన వ్యక్తం చేసింది. %ూాజూ% రైతులకు అందించే సేవలలో కీలక పాత్ర పోషిస్తోంది, దీని ప్రాముఖ్యత తగ్గిపోతే రైతులపై తీవ్ర ప్రభావం పడుతుంది. అలాగే, కుప్రియాల్‌లో కొత్త గోదామును నిర్మించడం అత్యవసరమని సమావేశంలో అభిప్రాయపడుతూ, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు మరియు వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలు, పంపిణీని సజావుగా నిర్వహించేందుకు దీనిని తక్షణమే అమలు చేయాలని నిర్ణయించబడింది. రైతుల ప్రయోజనాలను మరియు సహకార రంగాన్ని పరిరక్షించేందుకు ఈ తీర్మానాలను సంబంధిత అధికారులకు తెలియజేసి, అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పశుపతి, మానిటరింగ్ ఆఫీసర్ సాయిలు, %జజుూ% భైరయ్య మరియు డైరెక్టర్లు లక్ష్మా గౌడ్, బి. భాస్కర్, జి. నారాయణ రెడ్డి, ఉమామహేశ్వర్ రావు, నర్సవ్వ, గంగమణి, బట్టుల రాములు, ప్రవీణ్ రెడ్డి, కృష్ణా రెడ్డి, రాజేందర్ రెడ్డి సిబ్బంది సమావేశంలో పాల్గొన్నారు.